శ్రీ విజయ సారథి యథోచితముగా మాట్లాడుతూ సుప్రసన్నసూరి ఈ కావ్యం సంస్కృతములో పంచరత్నములను చెప్పి నూతన పద్యములందే కవి నిలంకరింపజేసినారు జాతీయ సాహిత్య పరిషత్ కార్యదర్శి శ్రీ శ్రీధర్ వందన సమర్పణతో ఆనాటి సభ ముగిసింది.

రైతులకు నష్టకరమైతే తణుకు కాల్వపై మరో వంతెన పథకానికి స్వస్తి

సి. పి. ఐ సభ్యులకు ముఖ్యమంత్రి హామీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 26

పేద ప్రజలకు హానికరంగా పరిణమించే ఎటువంటి నిర్ణయమూ ప్రభుత్వం గైకొనబోదని ముఖ్యమంత్రి శ్రీ జె వెంగళరావు నేడు విధానసభలో హామీ ఇచ్చారు.

శ్రీ వడ్లా సత్యనారాయణ, శ్రీ వి శ్రీకృష్ణ, శ్రీ ఎం. నాగిరెడ్డి (సి పి. ఐ సభ్యులు) అడిగిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు సమాధానమిస్తూ గోస్తని వెల్పూరు కెనాల్ పై రెండవ వంతెన కట్టడంవల్ల రైతులకు నష్టం కలిగేటట్లయితే ప్రభుత్వం ఆ పనికి మంజూరీ ఇవ్వదని ఆయన అన్నారు

తణుకు మెయిన్ కెనాల్‌ను రెండు ఫర్లాంగుల దూరంలో పూడ్చివేయాలని అక్కడి ఆంధ్రా షుగర్స్ లిమిటెడ్ యాజమాన్యం ఒక ప్రతిపాదన పెట్టిందని అందువల్ల 250 మంది రైతులకు నష్టం కలుగగలదని కమ్యూనిస్టు సభ్యులు చెప్పారు.

ఈ ప్రతిపాదన అందిందంతోటే అధికారులు "రాకెట్ వేగం"తో పనిచేసి దీనికొని పథకం పరిశీలన ప్రారంభించారని శ్రీ వడ్లా సత్యనారాయణ అన్నారు

పథకం పరిశీలన కోసం పరిశ్రమ 8 000 రూపాయలు దీనిపాలిట వేసిందని దానికింకా మంజూరీ ఇవ్వలేదని మీడియం ఇరిగేషన్ మంత్రి శ్రీ వి కృష్ణమూర్తి నాయుడు సమాధానం చెప్పారు

చిన్న రైతులకు నష్టంకలిగించే పక్షంలో ప్రభుత్వం ఆ పథకాన్ని మంజూరు చేయబోదని ముఖ్యమంత్రి శ్రీ జె వెంగళరావు సభ్యులకు హామీ ఇచ్చారు.

10వ తేదీన మెదక్ జిల్లా జర్నలిస్టుల సంఘ సమావేశం

సంగారెడ్డి ఫిబ్రవరి 26

మెదక్ జిల్లా జర్నలిస్టుల అసోసియేషన్ స్వీయపత్ర సమావేశం మార్చి 10వ తేదీన ఇక్కడ జరుగుతుంది

శ్రీ అన్వర్ అలీ ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు 'ఆంధ్రభూమి' సహాయ సంపాదకులు శ్రీ పి ఎన్ స్వామి సియాసత్ దినపత్రిక సహాయ సంపాదకులు శ్రీ అహసన్ అలీ మిర్జా ముఖ్య అతిథులుగా వస్తారని సంగం కార్యాలయ కార్యదర్శి శ్రీ ఎం. వి. రెడ్డి తెలియజేసారు.

కార్పొరేషన్ల నిధులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విదేశ పర్యటనపై ప్రశ్నలు

హైదరాబాద్, ఫిబ్రవరి 26 (పిటిఐ)

పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్, రాష్ట్రమైనింగ్ కార్పొరేషన్, రాష్ట్ర విద్యుత్ శక్తి బోర్డు నిధులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మూడు వారాలపాటు జరిపిన విదేశ పర్యటన కేవలం వినోద పర్యటన అని నేడు విధానసభలో పీపుల్స్ డెమొక్రాట్ నాయకుడు ఎ. శ్రీరాములు ఆరోపించారు. పరిశ్రమల మంత్రి తిన్నంటి ముందుగా అనుమతి తీసుకొనకుండా జరిపిన పర్యటన ఇది అని ఆయన అన్నారు.

కమ్యూనిస్టు నాయకుడు వి. శ్రీకృష్ణ ప్రధాన కార్యదర్శి సాంకేతిక బృందం సహాయం లేకుండా పరిశ్రమలు నెలకొల్పడానికి పరికర ఒప్పందాలకు సంబంధించిన సాంకేతిక అంశాలపై ప్రాథమిక చర్చలను జరుపగలరా అని ప్రశ్నించారు.

పరిశ్రమల మంత్రి నుండి ముందుగా అనుమతి పొందకుండా ఈ పర్యటనను ఏర్పాటు చేసుకొనడంపై పలువురు ప్రతిపక్ష సభ్యులు ఆందోళనను వ్యక్తం చేశారు.

పరిశ్రమల మంత్రి ఐసిరెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ముందుగానే తమ నుండి అనుమతి తీసుకున్నది లేనిది తెలపకుండా ఆయన ప్రభుత్వంనుండి అనుమతి పొంది వెళ్లారని చెప్పారు ఈ ప్రశ్నకు నేరుగా మంత్రి సమాధానం ఇవ్వలేదు

వివిధ పరిశ్రమల స్థాపనకై విదేశ సహాయాన్ని తీసుకొనడానికి ప్రాథమిక చర్చలు జరిగాయని అమెరికాలో ఉన్న తమ కూతురు దగరికి వెళ్లడానికి ఈ పర్యటన సందర్భంగా ప్రధాన కార్యదర్శి పదిరోజులు సెలవు తీసుకున్నారని మంత్రి అనుబంధ ప్రశ్నకు సమాధానం ఇచ్చారు

ఈ పర్యటన ఉద్దేశం దామాషా ప్రకారం ఆ సంస్థలు తమకు చేసిన పనిని బట్టి జరిగాయని ఆయన తెలిపారు.

పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్ హోదాలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విదేశ పర్యటన జరిపారని ఆయన వివరించారు.

బాలబాలికల సహవిద్యా విధానానికి ప్రోత్సాహం

నగరగోష్ఠిలో వక్తల సూచన

హైదరాబాద్, ఫిబ్రవరి 26

గాంధీశాంతి ప్రతిష్ఠాన కేంద్రం విద్యార్థి అధ్యయన విభాగము ఆధ్వర్యమున శనివారమునాడు శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్ర భాషానిలయములో "సంగ సంస్కరణలో భారతి స్త్రీ పాత్ర" అను విషయముపై శ్రీ రామగిరి నరసింగరావు అధ్యక్షతన చర్చాగోష్ఠి జరిగింది.

కుమారి శేషువేణి కుమారి శకుంతల, కుమారి సుభద్ర, కుమారి రజని, కుమారి గిరిజ శ్రీయుతులు రాజేశ్వర్ రావు, చెన్నప్ప యాదగిరిరెడి, పార్థసారథి మున్నగువారి కాకుండా వివిధ కళాశాలలనుండివచ్చిన విద్యార్థిని విద్యార్థులు ఈ చర్చలో పాల్గొన్నారు.

వివిధ రంగాలలో భారత స్త్రీలపాత్ర గురించి చర్చిస్తూ సంగంలో శ్రీ పురుష విభేదాలు రూపు మాపుటకు స్త్రీలకు రాజకీయ, మహిళల, పురుషుల అని వేరు చేసే సంస్థలకు స్థాపించరాదని. అందరు కలసికట్టుగా దేశాభివృద్ధికి దేశ పునర్నిర్మాణానికి కృషిచేయడానికి ముందుకు రావాలని వక్తలు అన్నారు మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యము లేకపోవడమువల్లనే స్వేచ్ఛాభిప్రాయాలను వెలిబుచ్చలేదు పోగా సంగంలో స్వేచ్ఛగా ప్రశ్నలు లేకపోతున్నారుకూడా

'ఇండియా చొరవ తీసుకుంటే చర్చలకు సిద్ధమే'

ఖాట్మండునుండి వెళుతూ కలకత్తావిమానాశ్రయం వద్దఆగిన సందర్భంలో చైనాఉపప్రధాని ప్రకటన

కలకత్తా, ఫిబ్రవరి 26 (పి. టి. ఐ)

సంబంధాలు మెరుగుదలకై ఉభయ దేశాలమధ్య చర్చలకోసం భారత ప్రభుత్వం కనక చొరవతీసుకుంటే తమ దేశం తదనుగుణమైన చర్యలుతీసుకొనగలదని చైనా ఉపప్రధాని టెన్ సియెన్ వేడు ఇక్కడి చెప్పారు.

భారత ప్రభుత్వం కనక చొరవ తీసుకుని ముందుగా చర్యగైకొంటే సంబంధాలు మెరుగుదలకు చర్చలు జరిపేందుకు చైనా సిద్ధమేనా అని ఇక్కడి దమ్ దమ్ విమానాశ్రయంవద్ద ఒక విలేకరి అడగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన పై విధంగా చెప్పారు.

అయితే, ఈ సంబంధాలు ఎంతత్వరగా మెరుగు పరచాయవేది చెప్పడం కష్టమని మరో ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన చెప్పారు.

భారత ప్రభుత్వం ఎప్పుడు చొరవ తీసుకుంటుందని భావిస్తున్నారని ప్రశ్నించగా, "అది భారత ప్రభుత్వంపై ఆధారపడి ఉంటుంది. "రెండు సంబంధాలు అన్నాయికదా" అని ఆయన సమాధానమిచ్చారు.

విమానాశ్రయంవద్ద టెన్‌కు పశ్చిమ బెంగాల్ ఆర్థిక మంత్రి శంకర్ ఘోష్ స్వాగతం చెప్పారు.

ఉభయదేశాలమధ్య సంబంధాలు మెరుగుదలకు చైనా సందర్శన తోడ్పడగలదని ఆ సందర్భంలో శ్రీ ఘోష్ అన్నారు. "అదేమా ఆశాభావం" అని టెన్ అన్నారు.

"ఉభయ దేశాల మధ్యగల సమస్యలు ఏదో ఒకనాటికి పరిష్కారం కాగలవని ఆశిస్తున్నాను" అనికూడా ఆయన అన్నారు.

నేపాల్‌రాజు వీరేంద్ర పట్టాభిషేక మహోత్సవాలకు హాజరై కాట్మాండు నుండి వెళుతూ ఆయన ఇక్కడి విమానాశ్రయం వద్ద ఒక అరగంటసేపు ఆగారు. ఆ తరువాత ఆయన కుమింగ్ వెళ్ళారు.

టెన్ ప్రయాణించిన విమానం ఇక్కడ ఆగవలసిన అవసరం లేదని, అయితే ఇటునుండి వెళుతున్న దృష్ట్యా ఆగడం మర్యాదగాఉన్నదని అధికారవర్గాలవారు చెప్పారు.

విమానాశ్రయంలో దిగగానే ఆయన పత్రికా విలేకరులకోసం కబురుపంపారు. కాట్మాండు నేపాలు చెప్పినదానికిమించి ఇప్పుడు చెప్పేదేమీలేదని పొరబాటించి అడిగవారి విలేకరుల ప్రశ్నలకు ఆయన సమాధానాలుఇస్తూ నిష్కర్షగా చెప్పారు.

నిర్మల్‌లో విద్యార్థులు తరగతుల బహిష్కరణ

నిర్మల్, ఫిబ్రవరి 26

అఖిలభారతీయ విద్యార్థిపరిషత్ నిర్మల్ శాఖ ఆధ్వర్యమున ఫిబ్రవరి 24వ తేదీన డిగ్రీ జూనియర్ కళాశాల విద్యార్థులు తరగతులు బహిష్కరించారు. షేక్ అబ్దుల్లాకు ఆంధ్రాలకు పరిపాలనాధికారాన్ని కట్టబెట్టడం సమంజసం కాదని దేశభక్త దోపిడీ రాజకీయాలకు పట్టంకట్టే ప్రయత్నంగుర్తించి తిరిగి షేక్ అబ్దుల్లాను కాశ్మీరు ముఖ్యమంత్రిగా ఇందిరాగాంధీ అనుమతించడం ప్రజాస్వామ్య పరిరక్షణకు భంగకరమని, షేక్ అబ్దుల్లాకు అధికారం అప్పగించడం విదోషాన్ని అందలం ఎక్కించినట్టుందని విద్యార్థి పరిషత్ నిర్మల్ శాఖ తీర్మానించి అబద్ధాలకు అధికారం మిచ్చడానికి నిరసనగా తరగతులు బహిష్కరించారు.

పరిషత్ సభ్యులు శ్రీ సేనాధిపతి బహిష్కరించిన విద్యార్థి బృందానికి వందన సమర్పణ చేశారు.

అవకాశవాద రాజకీయ నాయకులతో పొత్తువల్ల విద్యార్థిఉద్యమవైఫల్యం

పపంచచరిత్రలో విద్యార్థులపాత్రపై హుజూరాబాద్‌లో గోష్ఠి

హుజూరాబాద్, ఫిబ్రవరి 26

"జనసాహితి" ఆధ్వర్యాన ఆదివారం ఇక్కడ "ప్రపంచ చరిత్రలో విద్యార్థుల పాత్ర" అన్న అంశంపై చర్చాగోష్ఠి జరిగింది. శ్రీ సిద్ధ శ్రీనివాస్ అధ్యక్షత వహించారు.

మొదట శ్రీ ఎస్. వెంకటస్వామి పనుగిసూ విద్యార్థుల వీరోచిత పోరాటం పలితంగా ప్రపంచ రాజకీయాలు తారుమారవుతయని అన్నారు.

శ్రీ ఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ పరియన రాజకీయ అవగాహన, లక్ష్యం దృక్పథం లేకుండా విద్యార్థి ఉద్యమాలు నివలమయ్యే అవకాశముందని సామాజ్యవాదం తరమడంశతలోయున్న ఈ యుగంలో విద్యార్థులందరు సమసమాజ నిర్మాణానికి పీడిత వర్గాలతో కలిసిపోరాడాలని అన్నారు.

శ్రీ సుధాకరరెడ్డి, వెంకటేశ్వర్లు అవకాశవాద రాజకీయనాయకులతో సంబంధంలేకుండా స్వతంత్రంగా జరిగిన పోరాటాలు విజయవంతం అవుతాయని చెప్పి, ఫ్రాన్స్‌లాండ్‌ను కొడిసిలాను ఉదహరించారు.

శ్రీ రాజనర్, బాపూరావు ప్రకాశ్ సమ్మయ్యగారుకూడా "అవినీతి అంతగొంతు తనం నిర్మాణ నేరాలనియన్న ఈ తరంలో విద్యార్థులు విశ్వేషుల యాండలేరన్నారు.

ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న విద్యార్థి పోరాటాలు, బిహార్ పోరాటానికి పామరూతిని ప్రకటనూ తీర్మానంఆమోదించారు శ్రీ ఎన్. అదిరెడ్డి వందనసమర్పణచేశారు

చట్ట ప్రకారం రుసుము మాత్రమే చెల్లించాలని వర్తకుల నిర్ణయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 26

నగరంలో కిరాణా వర్తకులు, ధాన్యం వర్తకులు, కిరసనాయిలు వర్తకులు, పండ వర్తకుల ప్రతినిధులు నిన్న ఇక్కడి శ్రీ శ్రీ బదరీలాల్ జైన్ అధ్యక్షతన సమావేశమై వ్యవహారాలు మార్కెటుకు సంబంధించిన తమ ఎదుర్కొంటున్న సమస్యలను గురించి చర్చించారు.

మార్కెట్ చట్టం ప్రకారం చెల్లించవలసిన ఫీజు మాత్రమే చెల్లించాలనీ అక్రమంగా ఒక పైసా కూడా చెల్లించరాదనీ నిశ్చయంగా ఉంటూ తమ ప్రయోజనాలను రక్షించుకోవాలని నిర్ణయించారు.

శ్రీ శాంతికుమార్ కన్వీనర్‌గా ఏర్పాటయిన ఈ సమావేశంలో నగర చిల్లర కిరాణా ధాన్యం వర్తకుల సంఘం, ఉస్మాన్‌గంజ్ చిల్లర కిరాణా వర్తకుల సంఘం ప్రతినిధులు, మీరాలంమండి, మంగళ్ పేట మహబూబ్‌గంజ్, పురానాపూల్ కిరాణా చిల్లర ధాన్యం వర్తకుల సంఘాల ప్రతినిధులు, సికింద్రాబాద్ చిల్లర కిరాణా వర్తక సంఘం - కరోసిన్ చిల్లర వర్తక సంఘం సికింద్రాబాద్ నూనె వర్తక సంఘం జంటనగరాల మూడుగాయల వర్తక సంఘం పండ్ల వర్తక సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

వ్యవహాయ మార్కెటు కమిటీలో వర్తక ప్రతినిధుల ఎంపిక కై జరిగే ఎన్నికలలో ట్రేడ్ జగన్నాథం, వి. శంకర్, ఎ పాల రాజ్, సత్యరెడ్డి కురేషిలను అభ్యర్థులుగా నిలబెట్టి గెలిపించాలని నిర్ణయించారు.

నిజామాబాద్ పద్మశాలి సంఘ స్వర్ణోత్సవాలు

మార్చి 2న మార్కండేయ విగ్రహ ప్రతిష్ఠ

నిజామాబాద్ ఫిబ్రవరి 23

నిజామాబాద్‌లో మార్చి 2వ తేదీ ఆదివారం ఉదయం 8-15 నిముషాలకు మీన లగ్న పుష్కరాంశ సుముహూర్తమున పద్మశాలి సంఘ ఆధ్వర్యంలో మార్కండేశ్వరాది విగ్రహముల ప్రతిష్ఠ జరుగుతుంది నేడు నుండ నిజామాబాద్ పద్మశాలి సంఘ స్వర్ణోత్సవాలు ప్రారంభమైయాయి మార్చి 2వ తేదీ వరకు కొనసాగుతాయి పతి దినం భజనలు హరికథ కాలక్షేపములు పురాణ పఠనం అన్నదానం ఏర్పాటు చేశారు.

మార్చి 2వ తేదీ సాయంత్రం 4.30 గంటలకు జరిగే సభను దేవాదాయ శాఖ మంత్రి పొగిగూళ్ళనారాయణరావు ప్రారంభిస్తారు. సాయంత్రం సమ్మేళనం కొండా లక్ష్మణ్ బాపూజీ అధ్యక్షత వహిస్తారు గర్భగుడి రామప్పస్వామి ఆశీస్సు ఉంటుంది. గుంటూరు సర్వయ్య పంతులు నామం స్వామి దాసు శాసన సమ్మేళన ప్రతిధరరావు మొదలగువారు పాల్గొంటారు.

కల్వకుర్తి తాలూకా అభివృద్ధి సమితి

కల్వకుర్తి, ఫిబ్రవరి 26

కల్వకుర్తి తాలూకా అభివృద్ధి సమితి వర్షకష్ట సమావేశం ఎన్నికలు ఆదివారం ఇక్కడి జరిగినవి

డాక్టర్ డి. కె పురోహిత అధ్యక్షులు. శ్రీయుతులు పి హెచ్ విశ్వేశ్వరం, మహమ్మద్ సమ్ముద్దీన్ ఉపాధ్యక్షులు మాపన్న శంకరయ్య ప్రధాన కార్యదర్శి ఎన్. మోహనరెడ్డి కార్యదర్శి, జి నిమయ్య కోశాధిపతి

శ్రీ యుతులు జి. రాములు, ఎం. గంగయ్య, వి రంగయ్య, వి జంగయ్య జి వీరన్న, మొయినుద్దీన్‌ఖాన్ కార్యవర్గ సభ్యులు. సంబంధిత సభ్యులకు శ్రీమతి గౌరమ్మ మహిళా విభాగం కార్యదర్శి.

కల్వకుర్తి సహకార మార్కెటింగ్ హౌసింగ్ వ్యవహారాలపై దర్యాప్తు జరిపించాలని కోరుతూ ఒక తీర్మానం ఆమోదించారు.

జలశాస్త్ర పరిశోధనకై త్వరలో సంస్థ ఏర్పాటు

విశాఖపట్నం, ఫిబ్రవరి 26 (హి స)

ఈ సంవత్సర ప్రజాశాఖాలంలో జలశాస్త్ర పరిశోధనా సంస్థ నొకటాపని వెలకొల్పేందుకు యోచిస్తున్నామని నవతి శాఖల డైరక్టర్ జనరల్ శ్రీ కోదేశ్వరమ్ వెల్లడించారు

ఆంధ్ర విశ్వవిద్యాలయ భూతాత్విక శాస్త్ర రాష్ట్రశాస్త్ర అకాడమీ ఆధ్వర్యంలో "అంతర్జాతీయ జలశాస్త్ర కార్యక్రమాలు" అనే అంశంపై మాట్లాడుతూ శ్రీ కోదేశ్వరం, బక్కరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమాల కేంద్ర సమితి ఆర్థిక, సాంకేతిక సహాయంతో భూగర్భజలాలపై జాతీయస్థాయిలో ఒక జల సంస్థను నెలకొల్పడానికి కేంద్ర జల, ఇంధన కమిషన్ భారత వాతావరణ శాఖ సహకారంతో ఒక పథకాన్ని రూపొందించిందని తెలియజేశారు జలశాస్త్రంపై పరిశోధనలకు సాంకేతిక నిపుణులను శిక్షణకు ఈ సంస్థ తోడ్పడగలదని అయన అన్నారు.

దేశంలో వరదలను నిరోధించడానికి కేవలం సాంకేతిక సలహాలు ఇవ్వడమేకాక ఆవరణ యోగ్యమైన సమగ్ర పథకాన్ని రూపొందించాలని అయన సలహాఇచ్చారు.

దేశంలో జల సంపద సమపాళ్ళలో వినియోగించుకోవడానికి అంతర్జాతీయ జలశాస్త్ర పథకం కేంద్ర మార్గాలు సూచించవలసిన బాధ్యత జలశాస్త్రజ్ఞులపై నున్నదని అయన అన్నారు

అంతరాతీయ జలశాస్త్ర పథకం కేంద్ర 1975-80 ల మధ్యకాలంలో దేశంలో నదుల నీటి సంపద, భూతల జలాన్వేషణ కార్యక్రమాలు, నీటి వనరులు తదితర కార్యక్రమాలను చేపట్టగలమని అయన తెలియజేశారు.

ప్రపంచంలో జలసంపద వినియోగంపై అంతర్జాతీయంగా ఇతర దేశాల సలహాలు, సహకారం పొందాలనే కోరిక అన్ని దేశాలలోనూ ఉద్భవిస్తున్నదని అయన అన్నారు.

వర్షజలం వినియోగానికై పశ్చిమ కనుమలలో జలాశయాల నిర్మాణం

వాతావరణశాఖ డైరెక్టర్ జనరల్ సూచన

విశాఖపట్నం, ఫిబ్రవరి 26 (హి స)

వర్షధారంకలవ లభించిన నీరు వృధా కాకుండా దేయడానికి పశ్చిమ కనుమలలో జలాశయాలు కట్టాలని వాతావరణశాఖ డైరెక్టర్ జనరల్ హెచ్ పి. కోదేశ్వరమ్ సూచించారు

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో సర్ అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ స్మారకోపన్యాసంలో "నీరు-వాతావరణ" అన్ని వివయాలపై పసంగిస్తూ శ్రీ కోదేశ్వరమ్ నీరు తరగిపోతున్న సహజసంపదఅని. ఒక శాఖ కన్న మన్న తక్కువ భూమిపై నివ్వాలయి మిగిలినదంతా సముద్రాలలో కలసి పోతున్నదని అన్నారు

1960తరువాత మహారాష్ట్రలోనికొంకణ తీరంలో వర్షపాతం తగ్గుముఖం పట్టిందని. ఈ తీరంలో ఇలా వర్షపాతం తగ్గిపోతుంటే పశ్చిమతీరంలోకూడా 20 నుండి 30 శాతం వర్షపాతం తగగలదని అయన అన్నారు 1880, 1905 సంవత్సరాలలో ఈ వర్షపాతంలో తగ్గుదల కనిపించిందని అయన చెప్పారు

ఈశతాబ్దంఅరుకు పశ్చిమతీరంలోమా పశ్చిమ కనుమలలోనూ వర్షపాతంక్షీణించే అవకాశాలు లేకపోలేదని తత్ఫలితంగా దక్షిణదేశంలో నీటికొంత ఎర్పడే పమాదం కలదని అయన హెచ్చరించారు

ఈ పమాదానికి పరిష్కారం కనుగొనడానికి ఈ పమాదాలకు ఒక

కావలెను

ఎల్ బి జి నగర్ వారికి పిక్చర్ మాంటు థియేటర్లు అమ్మడానికి నమ్మకమైన పేర్పు మెస్సర్లు కావలెను.

సంప్రదించండి:

జలరామ్ ఏజన్సీ

15-9-1-2, పీల్‌ఖానా లేగ బజార్, హైదరాబాద్-12 (ఆ ప.

(ఆర్-6626

అవకాశం

3 రోజులకు మాత్రమే

6 1/4%

తగ్గింపు అమ్మకం

1-3-75 తో ఆపరు

తేజూమల్స్

టెక్స్‌టైల్ ఎంపోరియం

ఎమ్ జి రోడ్ సికిందరాబాద్.

"ఎమిరాల్డ్ హోటల్"కు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం

హైదరాబాద్, పి బ్రవరి 26 (పి స)

ముఖ్యమంత్రి శ్రీ జంగం వెంగళరావు నేడు ఇక్కడి ఆబిడ్స్ ప్రాంతంలో అందుబాటులోని సౌకర్యాలతో నిర్మించిన "ఎమిరాల్డ్ హోటల్"కు ప్రారంభోత్సవం జరిపారు.

ఈ సందర్భంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ తెలుగువారు వంటల రుచులను విదేశీయులకు చవిచూపిస్తే తెలుగు దేశానికి ఖ్యాతిరావడం తథ్యమని, తెలుగు సంస్కృతిని, కళలను విదేశీయులకు పరిచయం చేయగలరని అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర పర్యటన మంత్రి దేవానందరావు పసిగిస్తూ, ఆతిథ్యపరమైన పెరుగుతున్న ప్రగతికి ఈ హోటల్ పూర్తిగా భారతీయ సంప్రదాయాల ననుసరించి భారతీయ సంగీతాన్ని నృత్యాలను పరిచయం చేస్తుందని, విశేషంగా నాకర్షిస్తాయని అన్నారు.

అత్యంత అందునికంగా నిర్మించిన ఈ హోటల్‌లో 48 గదులున్నాయి.

రామగుండంలో ఉచిత నేత్ర చికిత్సా శిబిరం

కరీంనగర్, పి బ్రవరి 2

కరీంనగర్ జిల్లాలోని రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మార్చి 7 నుండి 14 వరకు పెద్దపల్లి కార్పొరేషన్ ఆప్ ఇండియా కాని ఆసరాలతో ఉచిత నేత్ర చికిత్సా శిబిరం నిర్వహింపబడుతుంది. ఏడాది నిండిన కేసులను పరిశీలించారు. 85 శాతం ఆపరేషను చేసారు. కంటి వెన్నం చికిత్స, మందులు వసతి భోజన సౌకర్యాలు ఉచితంగా ఇస్తారు.

ఆపరేషన్ చేసుకున్నవారికి కంటి అద్దాలు ఉచితంగా ఇస్తారు.

పరీక్షనీదేవి ఆసుపత్రి డాక్టర్లు డాక్టర్ పి శివారెడ్డి, డాక్టర్ పి రంగారెడ్డి పర్యవేక్షణలో ఈ శిబిరం నిర్వహింపబడుతుంది.

తంతి తపాలా శాఖ

స్టాకింగ్ లేన్ నోర్పుకు వరండాలు, ఖాళీగా వుండి వుమారు 93 చ మీటర్లు హైదరాబాద్: ఎస్ డి ఓ టి ఆఫీసుకు కావలసిన పూర్తి వివరాలు మరియు కావలసిన అర్హతో అవసరమైన శ్రీ ఆర్ కాశీనాథన్, డివిజనల్ ఇంజనీర్, టెలిగ్రాఫ్, హైదరాబాద్-500050 కి 18-3-75 లేదీలోపు పంపవలెను

davp-710(833)74

ఊర్వశి నృత్యనాటిక ప్రదర్శనకు ముందు పరిశ్రమల మంత్రి శ్రీ బిసిరెడ్డి నర్సింగ కుమారి కిరణ్‌పాల్‌కు అభినందిస్తున్న దృశ్యం. కుడివైపు చిత్రంలో ఆదాయపుపన్ను కమిషనరు శ్రీ ఎన్. సుబ్బారావు బహుమతి ప్రదానం చేస్తున్న దృశ్యం.

పాకిస్తాన్‌కు ట్యాంకు విధ్వంసక క్షిపణుల సరఫరా అవకాశం

అమెరికా విదేశాంగశాఖ వర్గాల వెల్లడి

వాషింగ్టన్, పి బ్రవరి 26 (ప టి ఐ)

ఆయుధ సరఫరాపై ఆంక్షలు రద్దు చేయడంవల్ల అమెరికానుండి ఇక అణ్వస్త్రాలకన్న పాకిస్తాన్ సమకూర్చుకోవచ్చు.

అయితే, ఆ కలరంధ్ర సందర్భంలో నిర్మయించిన నూతన ఆయుధాలలో పెద్దకనే పాకిస్తాన్ అభ్యర్థనను దేనికి దానిని పరిశీలిస్తారని అధికారులు చెప్పారు.

విమానదాడులనుండి రక్షణకు ఉపయోగపడే సాధనాలను, ట్యాంకులు విధ్వంసక క్షిపణులూ ముందు మాత్రం సరఫరా చేయనున్నారు చెప్పారు.

ఇప్పటి దేశాలు సమకూర్చిన ఆయుధాలు చూడడం అమెరికా ఉద్యోగులు కాదని బలాబలాలో వ్యత్యాసం వుద్భవిస్తే ఇద్దరికీ మనీ అధికారవిరాలవారు అన్నారు.

ఈ విషయంలో అమెరికా తొందరపాటుగా నిర్ణయం గైకొన్నదనే మాటను భారత ప్రభుత్వ అభిప్రాయాలను గణనలోకి తీసుకోలేదనే అభిప్రాయాన్ని విదేశాంగశాఖ అధికారులు ఇండిపారు. భారత దేశంలో అమెరికా రాయబారిగా పాల్గొనే వెళుతున్న సందర్భంలో ఈ నిర్ణయం గైకొనడం దురదృష్టకరమైనదే సమయంలో జరిగిందని అరుణాలన్నారు. దీనిపై భారత ప్రభుత్వ తీవ్ర అభిప్రాయాలు తాత్కాలికం కాగలవని అశిస్తున్నట్టుకూడా వారు చెప్పారు.

మంథెనలో మహిళల సమావేశం

మంథెన పి బ్రవరి 26

కుటుంబ నియంత్రణ పాటకునిరాగం అధ్యర్యమున కరీంనగర్ జిల్లా మంథెనలో 26వ తేదీన మాతృ దినోత్సవం జరిగింది. మంథెన చుట్టుపక్కల నున్న అరు గ్రామాలనుండి వచ్చిన స్త్రీలు కార్యక్రమంగా ఈ కార్యక్రమాలో పాల్గొన్నారు. వంటలు చేయుటలో ఆట ముగ్గు వేయుటలో పోటీలు ఏర్పాటు చేసారు. గెలిచిన వారికి బహుమతులు గడ్డి. పోటీలకు పోయిన వారికి పదార్థాలు పంపిణీ చేసారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగసభకు శ్రీ శివన్నరావు అధ్యక్షత వహించారు. శ్రీమతి రాజేశ్వరమ్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా స్త్రీ సంక్షేమాధికారి శ్రీమతి వి ఖాసిమాత శ్రీమతి కృష్ణ ఉపన్యసించారు. విలువైన సేవాధారణ కార్యక్రమం గూర్చి ఉపన్యాసాలు జరిగాయి. బహుమతులు కూడా పంపిణీ చేసారు. శ్రీమతి సి అయ్యమ్మ దేవి, వందన సమర్పణ చేసారు.

జూహురాబాద్‌లో మహిళా దినోత్సవం

(ఆ. ధిమామి విలేకరి)

హైదరాబాద్ పి బ్రవరి 26

అంతర్జాతీయ మహిళా సంవత్సర సందర్భంగా జరిగిన మహిళా దినోత్సవానికి హైదరాబాద్ పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ కె తిరి కాయిరెడ్డి ప్రాంగణోత్సవం చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో శ్రీ జి లక్ష్మణస్వామి మాట్లాడుతూ శ్రీ జాతి విద్యా విజ్ఞానికి రంగాలలోనూ పాల్గొనగలదని వెనుకబడియున్నదని" అన్నారు. సమితి మహిళా సంక్షేమ విస్తరణాధికారి శ్రీమతి వి యం హేమలత పర్యవేక్షణలో గ్రామ సేవికలు శ్రీమతులు వి ఇందిరాజి కె లలితమ్మ వి పుష్పలీలలు శ్రీలకు, విద్యార్థినులకు రకరకాల పోటీలను నిర్వహించినారు. ఇందులో బాలికోన్నత పాఠశాల ఉపాధ్యాయినులు, సమితి సాంఘిక సమితి మహిళా సభ్యురాలు కూడా పాల్గొన్నారు.

పోటీలలో గెలిచిన వారికి బహుమతులను పంపిణీ చేసారు.

గంగిపల్లిలో బాల్వాడి నిర్మాణానికి భూదానం

కరీంనగర్, పి బ్రవరి 26

కరీంనగర్ జిల్లా గంగిపల్లి గ్రామంలో బాల్వాడి భవన నిర్మాణానికి గ్రామ ప్రముఖుడు శ్రీ రంగు దక్షిణామూర్తి తాలగుగుంటల భూమి దానం ఇచ్చినట్టు తిమ్మాపూర్ పంచాయతి సభలో ప్రకటించారు.

శ్రీ తాలా సుదర్శనరావు సర్పంచ్ శ్రీ గొడి బుచ్చిరెడ్డి గారల గ్రామపంచాయతి బాల్వాడి పుట్టు పూర్వోత్తరాలను అది చేసున్న సేవలని గూర్చి వివరించుచూ అందుకు కారకులైన బాల సేవిక శ్రీమతి శేషారత్నం సేవలను ప్రశంసించారు.

స్థానిక ప్రముఖులు శ్రీ రంగు దక్షిణామూర్తి బాల్వాడి నిర్మాణానికు మూడు సెంటల రూపాయలతోసహా భవన నిర్మాణము కొరకు విలువైన నాలుగు గుంటల భూమిని దానమొసంగినందుకు వారిని ప్రశంసించిరి. శ్రీ వి సత్యనారాయణ, శ్రీ ప కొమారయ్య పంచాయతి సభ్యులు కూడా పాల్గొంటుచు మహిళల అభివృద్ధికొరకు సమాజ ఉన్నతిగా పత్యేక శ్రద్ధ గమనించవలసిన సమయము ఆసన్నమైనదని అన్నారు.

మహిళా నాయకురాలు శ్రీమతి గాంధి రాజేశ్వరమ్మ కస్తూర్బాగాంధి గుణగణములను సమాజ సేవలో ఆమె నిర్వహించిన పాత్రను వివరిస్తూ భారత వారిమణుల పాతివ్రత్యాన్ని ఉదహరించారు. బాపూజీ బాపూ చూపిన అహింసాయుత మార్గాన్ని ప్రజలు అనుసరించాలని అన్నారు.

శ్రీ రెడ్డి గోవిందరెడ్డి, శ్రీమతి శేషారత్నంగారల కస్తూర్బాను గూర్చినగేయములు చదివారు.

రెండు మూడు వేల ప్రజలతో గూడిన యీ బహిరంగసభ సమాప్తమైన తరువాత కరీంనగర్ సమితివారిచే మహాత్మాగాంధి జీవిత చరిత్రకు సంబంధించిన ఫిల్మును ప్రదర్శించారు.

బోధన్‌లో జూదగృహాల సంఖ్య పెరుగుదల

బోధన్ పి బ్రవరి 23

నిజామాబాద్ జిలా బోధన్ పట్టణంలో ఇటీవల జూదగృహాలు, వ్యభిచారగృహాలు మట్కా జూదం కేంద్రాల సంఖ్య పెరిగిపోవడంపట్ల మార్కిస్టు కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ పకాశరావు ఆందోళన వ్యక్తం చేశారు.

పోలీసుల సహకారంతోనే యీ గృహాలు నడుస్తున్నాయి శ్రీ ప్రకాశరావు ఆరోపించారు.

ఊర్వశి నృత్య నాటిక ప్రదర్శన

(ఆ దరూమి ప్రతినిధి)

హైదరాబాద్ పి బ్రవరి 26

కిరణ్ కళా కేంద్ర ఏడవ వార్షికోత్సవం సందర్భంగా గత అదివారం నాడు రవీంద్ర భారతిలో కుమారి కిరణ్ పాల్ కూచిపూడి నృత్య ప్రదర్శన డాక్టర్ సుధీర్ కుమార్ తీర్చి రచించిన "ఊర్వశి" నృత్య నాటిక ప్రదర్శన జరిగాయి. సభకు శ్రీ బుర్రి రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ బిసిరెడ్డి సంస్థ కృషిని పశంసించారు. శ్రీ తిజమ్మల్ హుసేన్ కూడా ప్రసంగించారు.

"ఊర్వశి" నృత్య నాటికలో కిరణ్ పాల్ ఊర్వశిగా మంజుల పూర్ణచంద్రుడుగా సరోజ్ జోషి సుకన్యగా, వి తిలేశ్ లుగా రమాదేవి సంబరాన సద్భావ సహాయకులుగా జయశ్రీ పాల్, ఎం పాల్, లేని యస్ పాల్, కోమల వినయకుమారావు, డాక్టర్ తిలారి ఇతర పాత్రలలో చక్కని అభినయాన్ని ప్రదర్శించారు. జయశ్రీ పాల్, కోమల నృత్యాన్ని కోమల సర్వన్నతాన్నికూడా ప్రదర్శించారు.

కుమారి కిరణ్ పాల్ కళా కేంద్రం దర్శకురాలుగా ఈ బృందానికి శిక్షణ నిర్వహించి అమె శ్రీ భాగవతుల రామశాస్త్రి కూచిపూడి నృత్యంలో పారంగతి శిక్షణ పొందారు. తర్వాత శ్రీ వి యస్. పరాశరద్ధ శిక్షణ పొందుతున్నారు. కథక్ నృత్యంలోకూడా పావీణ్యం సంపాదించారు. ఏడేళ్ల వయస్సులో అరంగేట్రం చేసి విద్యార్థినిగా ఉన్నప్పుడే పలు బహుమతులు సంపాదించారు. తూర్పుదేశ నృత్యాలనుకూడా ప్రదర్శిస్తారు.

ఆస్ట్రేలియా గవర్నర్ జనరల్ నేడు ఢిల్లీకి రాక

న్యూఢిల్లీ పి బ్రవరి 26

ఆస్ట్రేలియా గవర్నర్ జనరల్ సర్ జాన్ కిర్బీ మనదేశంలో నాలుగు రోజుల పాటు అధికారిక పర్యటన జరిపే నిమిత్తం రేపు ఇక్కడికి వస్తున్నారు. ఆయన కు ఇక్కడి రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్‌ను కలుసుకొంటారు. రాష్ట్రపతి ఆయన గౌరవార్థం విందు చేస్తారు. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ భారత ప్రభుత్వం విదేశ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ వై బి చవాన్ ఆయనను కలుసుకొని సమావేశాలు జరుపుతారు.

ఆయన మార్చి 2వ తేదీ ఉదయం ఇక్కడినుంచి విమానంలో బయలుదేరి ఇస్లామాబాద్ వెళతారు.

జంటనగరాలలో ప్రభుత్వోద్యోగులకు గృహ వసతి కల్పన

పెద్దపెట్టున ఇండ నిర్మాణాన్ని చేపట్టబడుతున్నట్టు ఆర్థిక మంత్రి వెల్లడి

హైదరాబాద్ పి బ్రవరి 26 (ప టి ఐ)

హైదరాబాద్ సికిందరాబాద్‌లలోని ప్రభుత్వ ఉద్యోగులకు గృహ వసతిని రూపకల్పనకై భారీ ఎత్తున ఇండ నిర్మాణం చేపడుతున్నట్టు హౌసింగ్‌బోర్డు ఇతర గృహ నిర్మాణ సహకార సంస్థల సేవలను ప్రభుత్వం ఉపయోగించుకొంటున్నదని నేడు విధానసభలో ఆర్థిక గృహవసతి శాఖ మంత్రి పి రంగారెడ్డి తెలిపారు.

జంటనగరాలలో నాలుగువేల ఐదు వందలకుపైగా ఐదువేల మంది ప్రభుత్వ ఉద్యోగులకు గృహవసతిని రూపకల్పన చేస్తున్నదని ఆయన అన్నారు.

ప్రభుత్వ క్వార్టర్లు అలాట్ మెంట్ కై ఆంధ్ర తెలంగాణ ఉద్యోగులకు వేర్వేరు నిరీక్షణ జాబితాలున్నాయని ఆజాబితాలలో సీనియారిటి హైదరాబాద్ నగరంలో ఆ ఉద్యోగి డ్యూటీలో చేరిన తేదీని ఇండ అలాట్‌మెంట్‌కి పరిగణనకు తీసుకుంటారని తెలంగాణ ఆంధ్ర ఉద్యోగులకు ఇండ్లు 2-1 నిష్పత్తిలో అలాట్ చేస్తారని ఈ ఉద్యోగులలో ఒక విధంగా వారు ఎక్కువ ప్రయోజనాన్ని చేకూర్చే పక్షపాతం లేదని మంత్రి వివరించారు.

రెండు పాక్షాల ఆలోచన ప్రకారం సమతుల్యం చేయడంలో ప్రభుత్వం రెండు జాబితాలను ఏ దుకు కొనసాగించాలనే ప్రశ్న లేదు. ప్రభుత్వం ఎక్కువ ప్రయోజనాన్ని చేకూర్చే పక్షాన్ని తీసుకుంటుందని మంత్రి వివరించారు.

జాతరకు వెడుతున్న లారీ బోల్తాపడగా 8 మంది దుర్మరణం

హైదరాబాద్, పి బ్రవరి 26 (పి.స)

సూర్యాపేటకు 6 మైళ్ళ దూరంలోగల దురాయిపాలెం వద్ద జరుగుతున్న కొత్తగట్ట లింగమంతుల జాతరకు కోదాడనుండి యాత్రికులను తీసుకుపోతున్న లారీ నిన్న సాయంత్రం బోల్తాపడిన సందర్భంగా 8 మంది వ్యక్తులు మరణించారు. 6 మంది గాయపడ్డారు.

దాదాపు 6 లక్షల మంది యాత్రికులు హాజరవుతున్న ఈ జాతరకు కోదాడను డి 9 మంది ఒక లారీలోకెక్కి అయిదు దేరారని ఆ లారీ అతివేగంగా సూర్యాపేట సమీపిస్తుండగా మలుపుతిరగబోయి బోల్తాపడిందని పోలీసు వర్గాల సమాచారం ప్రకారం తెలస్తోంది.

గాయపడిన 59 మందిలో 20 మంది తీవ్రంగా గాయపడడంవల్ల ఉస్మానియా ఆస్పత్రికి నిన్న రాత్రి తరలించారని లారీ డ్రైవరును పోలీసులు అరెస్టు చేశారని తెలియచేస్తోంది.

74లో ఆదాయం పన్ను ఎగవేసిన నేరానికి 3284 మంది అరెస్టు

న్యూఢిల్లీ పి బ్రవరి 26

ఆదాయపు పన్ను శాఖ వారు 1974లో అమాయకులు లేని రు 14 కోట్ల 78 లక్షల విలువగల సరకును ఖాతా పుస్తకాలను స్వాధీనం చేసుకొన్నారని నేడు రాజ్యసభలో ఆర్థిక శాఖ సహాయ మంత్రి శ్రీ పణబ్ ముఖర్జీ చెప్పారు.

ప్రశ్నోత్తరాల సమయంలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ శ్రీ ముఖర్జీ కస్టమ్స్ అధికారులు గత సంవత్సరం రు 60 కోట్ల 6 లక్షల విలువగల సరకును స్వాధీనం చేసుకొని 3284 మంది వ్యక్తులను నిర్బంధించారని చెప్పారు.

నేడు 88వ రోజు

నటనలో సంగీత సాహిత్యంలో మరి వ్యక్తి లేనిది ఉన్నతి శిఖరాల నధిగమించిన అసమాన కళాకారుడు.

సుదర్శన్

70 ఎమ్ ఎమ్ ఎయిర్ కూల్డు హైదరాబాద్

రోజూ ఉ 11-15 గంటలకు

నేడే చూడండి



సాగర్

హైదరాబాద్

నేడు 3 ఆటలు: 2.30, 6.00, 9.30

(నేడే ఆఖరోజు

రేపటి నుండి నోబుల్-మలేపల్లి

శ్రీనివాస్ అమర్ దిల్‌ఖుష్

మెదక్ గంగావతి లోదన్

తిరందాజ్-సిర్పూర్ కాగజ్‌నగర్

31వ సంయుక్త వారం

నోబుల్ విజయలక్ష్మి

మలేపల్లి అమీర్‌పేట్

రోజూ 2.30, 6.00, 9.30

శ్రీనివాస్ అమర్ దిల్‌ఖుష్

మెదక్ గంగావతి లోదన్

తిరందాజ్-సిర్పూర్ కాగజ్‌నగర్

నేడు 301వ రోజు

రోజుకు ఆటలు: 2.30 6.15 9.30

శ్రీనివాస-(పుర్)

శ్రీనివాసటాకీస్

జనగామ

శ్రీనివాస-(గోదావరిఖని)

రేపటినుండి

రీగల్

సికిందరాబాద్

35వ సంయుక్త వారం

రోజుకు 3 ఆటలు: 2.30 6.15 9.30

అప్సర-లాల్‌దర్వాజ

బాలాజీ సిద్దపేట

కృష్ణటాకీస్-సూర్యాపేట

గమనిక: పేరుపొందిన కళాకారుడు పాలొన్న జగపతి బాబు పిక్చర్స్ "బంగారు తల్లి" కలిదివ్యాన రెండవ ఈ చిత్రంతో దూరి అనందిస్తుంది.

నేడే చూడండి నేడే చూడండి

రోజు 3 ఆటలు: 2.30, 6.15, 9.30

బాలకృష్ణ-కరీంనగర్ రేపటినుండి జగన్-సికిందరాబాద్

6వ సంయుక్త వారం

దీపక్-నారాయణగూడ అలంకార్-సికిందరాబాద్

ఆటలు: 2.30, 6.00, 9.30

సరోజ్ వెంకటేశ్వర్

వరంగల్ ఖమ్మం

విజయవంతమైన 16వ సంయుక్తవారం

బసంత్ అంజలి

హైదరాబాద్ సికిందరాబాద్

ప్రతి రోజూ 3 ఆటలు: 2.30 6.00 9.30

దర్గాకిషామందిర్-వరంగల్

పిక్చర్ ప్యాలస్-నిజామాబాద్ తిరందాజ్-కరీంనగర్

రాష్ట్ర ప్రజలకు ఒక విజ్ఞప్తి

మన రాష్ట్రంలో యీ యేడు జనవరి 1వ తేదీనుండి భూ సంస్కరణలు అమలు జరుగుతున్నాయి. 1974వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ భూ సంస్కరణల (భూ కమతాల గరిష్ఠ పరిమితి) చట్టం-అంటే 1973 సంవత్సరపు 1వ చట్టం అమలు నుండి అమలులోకి వచ్చింది.

ఈ చట్టంలోని 8 (1) వ సెక్షను ప్రకారం, 1971 జనవరి 24వ తేదీనగాని తరువాతగాని జరిపిన లేయబడిన లేక ఉనను ఏర్పాటుచేయబడిన భూమితోసహా 1975 జనవరి 1వ తేదీనాటికి 10 ఎకరాలు మాగాణి లేక 26 ఎకరాల మెట్టభూమికి మించిన భూమి ఏ వ్యక్తి కి, లేక కుటుంబయూనిట్ పట్టిచ్చుకు, ఇవ్వబడిన తేదీలోగాయితు 30 రోజులలోగా, లేదా ప్రభుత్వ ప్రకటనద్వారా పొడిగించబడిన గడువులోగా తమభూమి వివరాలను టిబ్యునల్ ముందు ప్రకటించుకోవాలి. 1974 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ భూ సంస్కరణల భూ కమతాల గరిష్ఠ పరిమితి నిబంధనలలో నిర్ణయించిన నమూనా రూపంలో యీ ప్రకటనను రాయవలసి ఉంటుంది. ప్రభుత్వం వారు 11-4-75 తేదీవరకు పొడిగించారు. ఈ పొడిగింపు ఉత్తర్వు 28-12-1974 తేదీగల ఆంధ్రప్రదేశ్ గెజెట్‌లో ప్రకటించబడింది.

24 (1) సెక్షన్ ప్రకారం ఏ వ్యక్తి అయినా ఉద్దేశపూర్వకంగా, తగిన కారణాలు లేకుండా యీ విధంగా తమ భూ కమతాల వివరాలను ప్రకటనలేయనివడంలో రెండేండ్ల వరకు జైలుశిక్ష, లేక రెండు వేల రూపాయల జుల్మానాకుగాని, లేక యీ రెండు శిక్షలకుగానీ పాత్రుడవుతాడు.

భూ కమతాల వివరాలు ప్రకటించవలసినవారు ఎక్కువభాగం పల్లెసీమలో వుండేవారుగనుక వారికి బాగా తెలియగలందులకు యీ ప్రకటన చేయబడింది.

వెంటనే, గడువులోగా, అందరూ యీ వివరాలు ప్రకటించవలసిందిగా విజ్ఞప్తి.

మున్సిపల్ కౌన్సిల్-సదాశివ్ పేట

తేదీ: 21-2-75

ఆస్తిపన్ను హెచ్చింపు ప్రకటన

1-4-75 నుండి భవనాల పైన దిగువ తెల్పిన షెడ్యూల్ ప్రకారం ప్రస్తుతం వున్న ఆస్తి పన్ను రేటును హెచ్చించుటకుగాను సదాశివ్ పేట మున్సిపల్ కౌన్సిల్ 20-2-75 తేదీన తీర్మానం నెం 188లో నిర్ణయించినట్లు ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల 1965వ చట్టం 81వ సెక్షన్ సబ్-సెక్షన్ 2 ప్రకారం ప్రజలకు తెల్పడమైనది.

ప్రజలకు ఏవైన అభ్యంతరాలు వుంటే యెడల ప్రచురణ తేదీ నుండి ఒక నెలరోజు లోపు తమ అభ్యంతరాలను పరిశీలనకు పంపించుటకుగాను యీ ప్రకటన యివ్వడమైనది.

మాణిక్‌సింగ్

కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్

సదాశివ్ పేట మున్సిపాలిటి

షెడ్యూల్

ఆస్తి పన్ను పద్దతి	ప్రస్తుతం వున్న రేటు	అమలులోనున్న పన్ను రేటు
మామూలు అవసరాల పన్ను	12 1/2 %	1-4-75 నుండి రెండు మొత్తం పైన 1 1/2 %

విజయవంతమైన 10వ సంయుక్తవారం!

రోజూ 3 ఆటలు: 2-45, 6-15, 9-30

నవరసచిత్రమా
జమీందారుగారి అమ్మాయి

దర్శకుడు నిర్మాత శ్రీనివాసరావు సమర్పణ యన్.కృష్ణంరాజు
సంగీతం: టి.శ్రీరంగరాజు, ఆర్.బాబయరామరాజు
బాలకృష్ణులు రుక్మిణి, అన్నపూర్ణ పిక్చర్స్ అన్నపూర్ణా పిలిమ్స్

సుదర్శన్ — రాజేశ్వర్
(70 ఎం ఎం ఎయిర్ కూలర్) హైదరాబాద్ — నిజాం హైదరాబాద్

కాకతీయ — అంబే
కరీంనగర్ — ఖమ్మం

విజయవంతమైన 5వ సంయుక్త వారం

రోజూ 3 ఆటలు: 2-30, 6-15, 9-30



చదువు-సంస్కారం

సుదర్శన్ 35 ఎం ఎం — అజంతా
లక్ష్మి, కరీంనగర్ — శ్రీనివాస, ఖమ్మం

భాస్కర్ - (త్రిభుజ)

నేడే చూడండి — నేడే చూడండి

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

తారకరామ పిక్చర్స్
కథానాయకుని కథ
అక్కినేని నాగేశ్వరరావు, జగ్గయ్య, కె.విజయ, జమున
శ్రీతారకరామ ఫిలింస్ రజతోత్సవ చిత్రం

సంగం — మీరా — ప్యారడైజ్
ఎయిర్ కండిషన్డ్, హైదరాబాద్ — ఎయిర్ కూల్డ్, హైదరాబాద్ — నిజాం, హైదరాబాద్

రామా — ప్రభాత్ — రామమహల్ — అలంకార్
కరీంనగర్ — విజయవాడ — ఖమ్మం — కొత్తగూడెం

అడ్వాన్స్ బుకింగ్: "సంగం" మరియు "మీరా"లో రోజూ ఉ. 11 గంటల నుండి మ. 1 గంట వరకు మ. 4 గంటల నుండి రా. 8 గంటల వరకు పెట్టగలరు. "ప్యారడైజ్"లో ఉ. 11 గంటలనుండి రా. 8 గంటల వరకు పెట్టగలరు.

Printed by K. R. Pattabhiram, B.A., for the Proprietors of the The Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor and Publisher, K. R. Nanda gopal, L.M.E.E. Editor: Gora Sastry.

ప్రేక్షకుల కోర్కెపై
రేపే విడుదల
అశోక్ — మినర్వా
ఉదయం 8-00, 6-15, 9-30
ఎ.పి. సిప్పీస్
"సీత కౌర్ గీత"
ఉదయకిరణ్ — సంగీతం
దర్శకత్వం: రమేష్ సిప్పీ — ఆర్.డి. బర్మన్
దర్శకత్వం: డి. సి. జీవకుమార్ — హేమమాలిని
మా ప్రేమ్‌కుమార్
(కొత్త ప్రింటు)

రేపే విడుదల
రోజూ 3 ఆటలు 2-30 [illegible] 9-30



కృష్ణంరాజు సమర్పణ
గోపీకృష్ణ మూవీస్ వారి
కృష్ణవేణి
అన్నపూర్ణ పిక్చర్స్
నటన: విజయనిర్మల, మధుసూదనరావు
బ్యానర్: చల్లపాగోపి
అప్సర-శారదా

విజయవంతమైన 7వ సంయుక్తవారం



సుధాదేవి అర్పణలో
పరివర్తన
కథ: కె.హేమాంబరధరరావు
ప్రముఖ నటీనటులు

ప్రభాత్ — చిత్రాణి
హైదరాబాద్ — నిజాం, హైదరాబాద్
నేటి రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30
ప్రభాత్ — నాగేశ్వర
ఖమ్మం — కొత్తగూడెం
—శ్రీ శివమణి అర్థ పిక్చర్స్ సమర్పణ

రేపే విడుదల
సౌండ్ కాంబినేషన్‌లో చిత్రీకరించిన మహోజ్జ్వల చిత్రం
మాయా మూవీటోన్ సమర్పించు

సాజిష్
సుమన్ కబీర్
దర్శకత్వం, చిత్రానువాదం: హేమన్ రాకేష్, దత్తన్ పుర, రేపేర
నిర్మాత, దర్శకుడు: కాళిదాస్
సంగీతం: శంకర్ జైకిషన్
రాయల్ ఎయిర్ కండిషన్డ్ — సైరా ఎయిర్ కూల్డ్
అశోక్ ఎయిర్ కూల్డ్ — నటరాజ్ 70 ఎం ఎం ఎయిర్ కండిషన్డ్
MAYA MOVIETONE Saazish
శుక్ర, శని, ఆది 4 ఆటలు 12-30, 3-30, 6-30, 9-30
అడ్వాన్స్ బుకింగ్ ఉ. 11 నుండి 1 గం॥ వరకు 4.00 నుండి 8.00 గంటల వరకు ఎండిన ప్రెస్టిజ్ థియేటర్

విజయవంతమైన 15వ సంయుక్తవారం
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

శ్రీలక్ష్మి ప్రొడక్షన్స్
దేవుడు చేసిన పెళ్లి
కథ: తాతినేని రామారావు
నిర్మాత: ఎ.పూర్ణచంద్రరావు



వెంకటేశ — సుందర్
ఎయిర్ కండిషన్డ్, హైదరాబాద్ — ఖమ్మం
సెలెక్ట్ - శ్రీధరం
అశోక్ — కృష్ణకళామందిర్
విజయవాడ — వరంగల్

నిబద్ధతకూ నిమగ్నతకూ వైరుధ్యంలేని రచయిత

వట్టికోట ఆళ్వారుస్వామికి నగర సభలో వక్తల జోహార్లు

నిజాం దాబాద్ డిసెంబరు 21

గతయిత ఉద్యమకారుడు శ్రీ వట్టికోట ఆళ్వారుస్వామి వర్ధంతి సందర్భంగా ఆదివారంనాడు ఇక్కడ జరిగిన సభలో పలువురు వక్తలు ఆయన జీవితాన్ని వ్యక్తిత్వాన్ని వర్ణించారు. ఆయనకు జోహార్లర్పించారు.

ఆళ్వారుస్వామి జీవితంలోనూ రచనలలోనూ ఇన్నేళ్ల నిజాయితీని శ్రీ పాలపుర్తి పోతమరాజుగారు గమనించారు. ఆయన నిబద్ధతకూ అదరదానిమగ్నతకూ ఆళ్వారుస్వామి జీవితంలో వైరుధ్యంలేదన్నారు. రచనాత్మకమైన జీవితంలోనూ, ఉద్యమంలోనూ ఒక భాగంగా మారిపోతున్న ఆళ్వారుస్వామిని స్వాతంత్ర్య అనంతర్యుద్ధంలో పాల్గొన్నవారు పాక్స్ కిస్టవరీ తాడ్బంద్ వారితో పోల్చవచ్చునని యువకవి యితిలాయనను అదర్శంగా తీసుకోవాలని అన్నారు.

పత్రికా సంపాదకులయిన దాశరథి రంగాచార్య ఆళ్వారుస్వామి జీవితంలోని ముఖ్యమైన ఘటాలను వివరించి, ఆళ్వారుస్వామి వ్యక్తిత్వాన్ని కళ్ళకు కట్టేటట్లు చెప్పారు.

అభినవ పోతన అనదగిన ఆళ్వారుస్వామి నిజాయితీని కార్మికులందరూ స్మరిస్తూ ఆయన "పేద మనిషి" ఆద్యమైదవమేగాక ఉద్యమానికి ప్రాణమని కూడా అన్నారు.

పత్రికా సంపాదకులు శ్రీ వాసిరెడ్డి సీతాదేవి పనిగిస్తూ "పేదమనిషి"లో కనిపించిన "గంగు" నవలలో నవనీతంగా పరిణతి చెందిందనీ సుప్రసిద్ధమైంది అతి వాదిగా మారాలం అందులోని విశేషమనీ, అతవాదులే పితామహులనీ ఆయన సమ్మతమని విశదీకరించారు.

శ్రీ రాజకుమారి, శ్రీ దుంపల జగన్నాథం ఆళ్వారుస్వామితో తమకున్న పరిచయాన్ని వివరించారు.

అధ్యక్షత వహించిన శ్రీమతి పరిమళా పోతమ్మగారి పేదను మాట్లాడుతూ "పేదమనిషి" ఒక సామాజిక చిత్రపటమని అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ వి. రామారావు ఆళ్వారుస్వామి జీవితం ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.

మహారాష్ట్రలో కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలో 12 మంది చేరిక

బొంబాయి డిసెంబరు 21 పి.టి.ఐ.

మహారాష్ట్రలో పదిమంది శివసేనాలు, ఒక శివసేన పార్టీ సభ్యుడు మరొక ఇండిపెండెంటు సభ్యుడు కలసి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరడంతో 270 మంది సభ్యులున్న శాసనసభలో పార్టీ బలం 220 మంది సభ్యులకు పెరిగింది. ఈ విషయం బొంబాయిలో ఏ.ఐ.సి.సి. అధ్యక్షులు శ్రీ సి. కె. జాఫర్ షరీఫ్ ప్రకటించారు.

వెంకటేశ
నేడు ఉదయం 11-30 గంటలకు
"మొనగాడొస్తున్నాడు జాగ్రత్త"
తారాగణం: కృష్ణ, జ్యోతిలక్ష్మి, రాజనాలకాంత, నిర్మల, రాజాయి, త్యాగరాజు, ప్రభాకరరెడ్డి

సుదర్శన్ 35 mm
నేడు ఉ॥ 11-15 గంటలకు
ధర్మదాత
కొత్త ప్రింటు
తా॥ బాలకృష్ణరావు కాంబినేషన్

రేపే బ్రహ్మాండమైన విడుదల! ఉదయం ఆటతో ప్రారంభం
సెప్టెంబర్ 23 నుండి శనివారం వరకు రోజూ 4 ఆటలు ఉ॥ 11-30 2-30 6-15 9-30

తమ్మారెడ్డి కృష్ణమూర్తి సమర్పణలో
ధ్రువ చిత్రవారి
చిన్ననాటి కలలు
నిర్మాతలు: టి.భరద్వాజ్ B.E., ఇ.యల్.రెడ్డి M.B.B.S.
దర్శకత్వం: టి.లెనిన్ బాబు B.Sc.

లక్ష్మీ ఫిలింస్
శాంతి — శ్యామ్ — రాజేశ్వర్ — దుర్గాకళామందిర్ — సుందర్ — అశోక్
ఎయిర్ కూల్డ్ హైదరాబాద్ — ఎయిర్ కండిషన్డ్ కరీంనగర్ — నిజాం హైదరాబాద్ — వరంగల్ — ఖమ్మం — సికింద్రాబాద్
అడ్వాన్స్ బుకింగ్: "శాంతి" మరియు "కళాకుటీర్"లో రోజూ ఉ॥ 11 గంటలనుండి మ॥ 1 గంటవరకు మ॥ 4 గంటలనుండి 8 గంటలవరకు పెట్టగలరు. "శ్యామ్"లో ఆటల సమయానుసారం పెట్టగలరు.

రేపే
విడుదల!
ఉదయం ఆటతో ప్రారంభం!



త్రిమూర్తి ప్రొడక్షన్స్ వారి
అభిమానవతి
స్క్రీన్‌ప్లే దర్శకత్వం: డూండీ నిర్మాతలు: జి.సాంబశివరావు, పి.బాబ్జి
సాగర్ — మీరా — చిత్రాణి — అలంకార్ — నటరాజ్
హైదరాబాద్ — ఎయిర్ కూల్డ్ — సికింద్రాబాద్ — వరంగల్ — ఖమ్మం
శుక్ర, శని, ఆది 4 ఆటలు: 11-00, 2-30, 6-15, 9-30
2-3-75 న ప్రారంభోత్సవ కార్యక్రమం
వినోద్ థియేటర్ - ఖమ్మంమెట్ — రాలోపు మార్పు: రమేష్ - నిజామాబాద్